# COMMUNIST PARTY OF INDIA (MARXIST)

## ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


ప్రచురణార్థం/ప్రసారార్థం : విజయవాడ,

**తేది : 01 ఏప్రిల్, 2022.**

## టోల్ ఫీజుల పెంపు ఉపసంహరించుకోవాలి.

టోల్‌గేట్లు ఫీజు 15 శాతం పెంపు నిర్ణయాన్ని నేషనల్ హైవే అథారిటీ వెనక్కు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటి డిమాండ్ చేస్తున్నది.

కేంద్ర ప్రభుత్వం ఏప్రిల్ 1 నుండి టోల్ ఫీజులు 15% పెంచింది. టోల్‌ఫీజుల పెంపుతో కేవలం మన రాష్ట్రంలోనే ఒక రోజుకు 6.6 కోట్లు వసూలవుతుందని అంచనా వేస్తున్నారు. ఇప్పటికే పెట్రోలు, డీజిల్ ధరల పెంపుతో వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఈ టోల్ భారంతో సరుకుల ధరలు పెరుగుతాయి. సామాన్య ప్రజలపైనే అంతిమంగా ఈ భారం పడుతుంది. కేంద్ర ప్రభుత్వం ప్రజలను దోచి బడా కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతోంది. ఈ టోల్ దోపిడీని సిపిఎం తీవ్రంగా గర్హిస్తోంది. వెంటనే కేంద్రం టోల్‌ఫీజుల పెంపు నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని కోరుతున్నాము. దీన్ని అన్ని రాజకీయ పార్టీలు, ప్రజలు, ప్రజాసంఘాలు నిరసించాలని సిపిఎం విజ్ఞప్తి చేస్తున్నది.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి